ప్రజాశక్తి

గురువారం 19 జూన్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

చెవిరెడ్డి అరెస్టుతో

వైసిపిలో తీవ్ర కలకలం

ఖండించిన పార్టీ శ్రేణులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపి ఒంగోలు పార్లమెంటు కన్వీనర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డిని మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు అరెస్టు చేయడం జిల్లాలోని ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర కలకలం రేపింది. బెంగుళూరులో ఆయన్ను అరెస్టు చేసి విజయవాడకు తరలించిన సంగతి తెలిసిందే. చెవిరెడ్డి అరెస్టును పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డితో పాటు ఇన్‌ఛార్జిలు తీవ్రంగా ఖండించారు. పార్టీ వర్గాల్లో చెవిరెడ్డి అరెస్టు చర్చగా మారింది. పార్టీ వర్గాల్లో ఆందోళన కూడా పెరిగింది. ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ కొనసాగుతోంది.

పొదిలిలో అధినేత జగన్ పర్యటన సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలతో పార్టీ నేతలు కొంత ఆందోళనగా ఉన్నారు. ఇప్పుడు చెవిరెడ్డి అరెస్టు వ్యవహారం కలకలం రేపుతోంది. పార్టీ శ్రేణులను అయోమయంలో పడేలా చేసింది. మద్యం కుంభకోణంలో ఆయన్ను అరెస్టు చేశారు. సిట్ దర్యాప్తులో తేలిన విషయాలు ఈ పాటికే వెల్లడయ్యాయి. మద్యం తయారీ కంపెనీలు, డిస్టలరీల నుంచి ముడుపులు తీసుకుని వాటిని ఎన్నికల్లో పంపిణీ చేశారన్నది ఆయనపై సిట్ చేస్తోన్న వాదన. ఇవన్నీ దర్యాప్తులో తేలాయని ఆయన్ను అరెస్టు చేశారు. జిల్లాలో ఎన్నికల్లో ఆయన ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఎన్నికల్లో తనకూ, అసెంబ్లీ అభ్యర్థులకు కూడా మద్యం వ్యవహారాల ద్వారా వచ్చిన కోట్లాది రూపాయలను పంపిణీ చేశారని సిట్ అధికారులు చెబుతున్నారు. దర్యాప్తులో ఇవన్నీ తేలాయని వెల్లడిస్తున్నారు. అందుకే ఆయన్ను అరెస్టు చేసినట్లు స్పష్టం చేస్తున్నారు. పార్టీలో జిల్లాకు ఇప్పుడు ఆయనే కీలక బాధ్యుడిగా ఉన్నారు. ఒంగోలు పార్లమెంటుకు కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. పార్టీ నుంచి సీనియర్ నేత బాలినేని బయటకు వెళ్లాక ఇప్పుడు చెవిరెడ్డి కీలకంగా మారారు. పార్టీ అధినేత జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న చెవిరెడ్డికి పార్టీలో కీలకబాధ్యతలు అప్పగించారు. అందులో భాగంగానే ఆయన్ను ఇక్కడ పార్లమెంటుకు ఇన్‌ఛార్జిగా పెట్టారు. అన్ని వ్యవహారాల్లో పార్టీ జిల్లా నేతలకు సహకరిస్తూ ఉన్నారు. అవసరమైనప్పుడల్లా జిల్లాకు వచ్చి పార్టీ కార్యక్రమాలు, సమావేశాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. జగన్ పొదిలి ▶ 3లో

'బ్లాక్ బర్లీ' కొనుగోళ్లు

నేటి నుంచే..

- కలెక్టర్ వెంకటమురళి
- మొదటి రకం క్వింటా ధర రూ.12 వేలు..
- రెండో రకం క్వింటా ధర రూ.6 వేలుగా నిర్ణయం
- 25 మిలియన్ కిలోలను కొనుగోలు చేయనున్న మార్క్‌ఫెడ్

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బ్లాక్‌బర్లీ పొగాకు కొనుగోళ్లు గురువారం నుంచి జిల్లాలో పున్నప్రారంభించాలని కలెక్టర్ జె వెంకటమురళి ఆదేశించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై వ్యవసాయశాఖ, మార్క్‌ఫెడ్ అధికారులతో కలెక్టరేట్ ఆవరణలోని ఈటిసి సమావేశ మందిరంలో బుధవారం సమావేశం జరిగింది. పొగాకు ధరలు తగ్గి.. ఆందోళన చెందుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ చెప్పారు. వారి ఇబ్బందులను తొలగించేలా ప్రతి ఆకూ కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం అధికారులు పనిచేయాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి సీఎం యాప్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటి వరకు ఈ క్రాప్, ఏపీ ఏఎంఎస్‌లో నమోదైన రైతుల వివరాలను సీఎం యాప్ కు అనుసంధానించాలన్నారు. ప్రతి పొగాకు రైతు వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా 25 మిలియన్ కేజీలను పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతుల కోసం పర్చూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో ఇలాంటి పరిస్థితి పునరావతం గాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలన్నారు. అవగాహనతో వేరొక పంటలు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

సీఎం యాప్‌లో నమోదు చేసిన రైతుల నుంచి మాత్రమే పొగాకును కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రైతుల పేర్లు, పంట, భూమి, ప్రాంతం, సర్వేనెంబర్‌లను అనుసంధానించాలన్నారు. ప్రస్తుతం ▶ 3లో

టెక్నాలజీతో లాభసాటిగా వ్యవసాయం

5లో ▲

రాజశేఖర్ (ఫైల్)

యువకుడు దారుణహత్య

- మర్మాంగాలు కోసి.. హింసించిన వైనం
- హత్య జరిగిన తీరుపై పలు అనుమానాలు
- మృతుడు ఎమ్మార్సీలో డేటా ఎంట్రీ ఆపరేటర్

3లో ▲

పోరాట యోధుడు 'మోటూరు'

వెల్లటూరులో హనుమంతరావుకు ఘన నివాళి

కామ్రేడ్ మోటూరు హనుమంతరావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రజాజీవితంలో ఉంటూ.. తుది శ్వాస విడిచే వరకు ప్రజా పోరాటాలు నడిపిన వ్యక్తి మోటూరు హనుమంతరావు అని పలువురు కొనియాడారు. సిపిఎం అగ్ర నేత, రేపల్లె నియోజకవర్గ తొలి శాసనసభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 24వ వర్ధంతిని వెల్లటూరు గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్లటూరులోని ఆయన విగ్రహానికి పమిడిముక్కల రాధాకృష్ణమూర్తి, నాగమల్లేశ్వరరావు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. భట్టిప్రోలు మండల కమిటీ సభ్యులు కె.రామస్వామి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తోకలవానిపాలెం సర్పంచ్, సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.కష్ణమోహన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్టంలో కమ్యూనిస్టు అగ్ర నాయకులుగా, రాజ్యసభ సభ్యుడుగా, రేపల్లె నియోజకవర్గ తొలి శాసన సభ్యుడిగా మోటూరు పనిచేశారని చెప్పారు. పాత రేపల్లె తాలూకా వెల్లటూరు గ్రామంలో ఒక పేదరైతు కుటుంబంలో మోటూరు జన్మించారన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో భగత్‌సింగ్‌ను ఉరి తీసిన తర్వాత ఈ ప్రాంతంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించారని పేర్కొన్నారు. అనంతరం కమ్యూనిస్టు ఉద్యమాల పట్ల ఆకర్షితుడై పార్టీలో చేరారన్నారు. ప్రజాశక్తి తెలుగు దినపత్రిక వ్యవస్థాపక సంపాదకులుగా ఆ సమయంలో ప్రజా సమస్యలపై పేద ప్రజల పడుతున్న ఇబ్బందులను, ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ పాఠకులకు సమాచారాన్ని అందించేవాడన్నారు. 1948లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారని, 1952లో రేపల్లె నియోజకవర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనభకు ▶ 3లో

కంకణాల రమేష్ అంత్యక్రియలు



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి- పొదిలి

వైసిపి నాయకులు, శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కంకణాల రమేష్ అంత్యక్రియలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రుల మధ్య అశ్రు నాయనాలతో కన్నీటి వీడ్కోలు పలికారు. తొలుత రమేష్ మృతదేహాన్ని వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సాను భూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు(జిసి), దివ్వల మురళి మోహన్ రావు , మానవతా చైర్మన్ మువ్వల పార్థసారథి, పమిడిమర్రి శ్రీనివాసులు, భవాని శ్రీను, మేడా నరసింహారావు, ఎద్దు నగేష్, వైసిపి నాయకులు ఆనికాల ఈశ్వర్ రెడ్డి, మెట్టు వెంకట రెడ్డి, ఉడుముల రామ నారాయణరెడ్డి, చిన్న కోటేశ్వరరావు, షేక్ మీరావాలి, గర్రె శ్రీనివాసులు గోనుగుంట్ల శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.661/2020

స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా,
టౌన్ బ్రాంచ్, ఒంగోలు .... వాది

వర్సెస్

గార్లపాటి వేణుగోపాల్ .... ప్రతివాది

To

గార్లపాటి వేణుగోపాల్, తండ్రి: బుజ్జయ్య, వయస్సు 40సం., వ్యాపారం, ప్రొప్రయిటర్ నాజ్ లేడీస్ టైలర్స్, D.No.45-1-101(35), ఇందుర్తి నగర్, కొత్తపట్నం బస్సాండ్ దగ్గర,ఒంగోలు, ప్రకాశంజిల్లా.

వాది దావా పరిహారములు రాబట్టుకొను నిమిత్తం మీపై పై నంబరున దావా చేయగా నోటీసు నిమిత్తం తేది : 24-06-2025 ఉదయం గం. 10:30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి అనుమతితో //

ఒంగోలు,
తేదీ : 05-06-2025 ఇట్లు

ముదివర్తి రాఘవరావు,
పెళ్లూరి వసుంధర,
మోటుపల్లి రేణుకాదేవి.
అడ్వకేట్స్
సీతారాంపురం, ఒంగోలు.
సెల్ నెంబర్ 9490952792

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి - మర్రిపూడి : మరిపూడి మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపిపి వాకా వెంకటరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. అధికారులు తప్పక సమావేశానికి హాజరుకావాలన్నారు.

పేరు మార్పు / సవరణ

నేను షేక్ కరీమున్నిసా, W/o రసూల్ షేక్, నివాసం : డోర్ నెం.1-2-133, గిద్దలూరు, ప్రకాశంజిల్లా, ఆంధ్రప్రదేశ్.
ప్రస్తుత నా ఆధార్‌లో నా పేరు **షేక్ కరీమున్ని** అని తప్పుగా నమోదు కాబడినది. కాని నా యొక్క అసలు పేరు ఇప్పుడు సవరణ చేయగా నా పేరును **షేక్ కరీమున్నీసా** W/o **రసూల్ షేక్ (SHAIK KARIMUNNISA, W/o RASOOL SHAIK)** గా సవరణ చేయుట జరిగినది. కావున నేటి నుండి నా పేరును **షేక్ కరీమున్నీసాగా** పిలవబడును. ఆధార్‌లో పేరు మార్పు కొరకు.

CHANGE OF NAME

I, BANDARUPALLI BHARGAVI (Old Name), W/o VENKATA KUMAR SWAMY PUNUGOTI, resident of D.No.1-149, Dharmavaram Village, Addanki Mandal, Bapatla District, Andhra Pradesh-523260. I have changed my name from **BANDARUPALLI BHARGAVI** (Old Name) to **PUNUGOTI BHARGAVI** (New Name). Henceforth, I will be called and known as **PUNUGOTI BHARGAVI** for all purposes.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - గిద్దలూరు

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని మున్సిపల్ కమిషనర్ రమణబాబు తెలిపారు. సిబ్బంది సచివాలయంలో అందుబాటులో ఉండటంలేదని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో కమిషనర్ స్పందించారు. సచివాలయాల లోని సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సిబ్బంది ఎవరైనా బయటికి వెళ్లే సమయంలో మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

e-ప్రోక్యూర్ మెంట్ స్వల్పకాలిక టెండర్ నోటీసు

కార్యనిర్వాహక ఇంజనీరు, ఏ.పి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి., బాపట్ల వారి కార్యాలయపు e- ప్రోక్యూర్ మెంట్ స్వల్పకాలిక టెండరు నిట్ నెం.03/2025-26 నుండి నిట్ నెం. 05/2025-26 వరకు అంచనా విలువ రూ.4.00లక్షల నుండి రూ.30.00 లక్షల విలువ గల 3 పనులకు (2పనులు 2వపిలుపు) టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. టెండర్ షెడ్యూళ్ళను తేది:20.06.2025 రా.గం.11.30 నుండి తేది: 24.06.2025 మ.గం.02.30వరకు డౌన్లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివర తేది:24.06.2025 సా. గం.04.00 వరకు మరియు బిడ్డు తేది: 24.06.2025 సా.గం.04.30 నుండి తెరవబడును. ఇతర వివరములకొరకు సెల్ 9908661999 కు ఫోను చేసి తెలుసుకొనవచ్చును.

సం/- **పి.భాస్కరబాబు.**
కార్యనిర్వాహక ఇంజనీరు
ఏ.పి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి., బాపట్ల

CHANGE OF NAME

I, **PALLE RANI** is legally wedded wiife of No.**14840229Y** Rank: Hav Name : **BADDITI SEKHAR,** resident of Vill: Nallaguntla; Post: Nallaguntla, Teh: Giddalur, Dist: Prakasam; State: Andhra Pradesh State, Pin: 523 369, have changed my name from **PALLE RANI** to **BADDITI RANI** and date of Birth is **12-07-1987** vide Affidaved dated 17-06-2025 before VALLELA VENKATA RAMI REDDY, Advocate and Notary, Giddalur. Prakasam District. Andhra Pradesh.

గ్రామ పంచాయతీ కార్యాలయం
మల్లవరం - మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.05/2025 **టెండర్ ప్రకటన** తేది:18-06-2025

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం మల్లవరం గ్రామ పంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు తేది. 01-07-2025 నుండి 30-06-2026 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. మల్లవరం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 21-06-2025 ఉదయం 11-00 గంటల నుండి 3-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును, టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	100
2.	స్వీపర్లు	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	100
3.	ఎలక్ట్రీషన్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమే అమలులో ఉండును.
2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **ఎస్.నీలిమ,** పంచాయతీ కార్యదర్శి
మల్లవరం గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా,

గ్రామ పంచాయతీ కార్యాలయం
అన్నంగి- మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.01/2025 **టెండర్ ప్రకటన** తేది:18-06-2025

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం అన్నంగి గ్రామ పంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు తేది. 01-07-2025 నుండి 30-06-2026 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అన్నంగి గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 21-06-2025 ఉదయం 11-00 గంటల నుండి 3-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును, టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	100
2.	స్వీపర్లు	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమే అమలులో ఉండును.
2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **కె.చంద్రశేఖర్,** పంచాయతీ కార్యదర్శి
అన్నంగి గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా,

గ్రామ పంచాయతీ కార్యాలయం
బసవన్నపాలెం - మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.01/2025 **టెండర్ ప్రకటన** తేది:18-06-2025

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం బసవన్నపాలెం గ్రామ పంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు తేది. 01-07-2025 నుండి 30-06-2026 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. బసవన్నపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 21-06-2025 ఉదయం 11-00 గంటల నుండి 3-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును, టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకులోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	2	100
2.	స్వీపర్లు	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమే అమలులో ఉండును.
2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **కె.శివదుర్గ,** పంచాయతీ కార్యదర్శి
బసవన్నపాలెం గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా,

వేలం ప్రకటన

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 41/2018
in
OS No : 76/2016

Between:-
పంగులూరి రవిబాబు ....DHR
మరియు
తేలప్రోలు రవీంద్రబాబు ...JDR

పై నంబరు గల డిక్రీ అమలులో DHR డిక్రీ బాకీ రాబట్టుకోను నిమిత్తం JDR తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలపు ఇస్తిహారు షరతులకు లోబడి 03-07-2025 తేదీ న ఉదయం గం.10-30ని.ల లగాయతు పైకోర్టు నందు బహిరంగ వేలం జరుపబడును. కావున సదరు వేలంలో పాల్గొనదలచిన వారు పైకోర్టులో పైన తెల్పిన సమయమునకు హాజరు కాగలరు.

షెడ్యూలు

బాపట్ల జిల్లా (old) ప్రకాశం జిల్లా -పర్చూరు మండలం బోడవాడ మందగుంట గ్రామ సర్వేనెం. 116/1Fలో య. 0-87 సెంట్లు,మెట్ట భూమికి హద్దులు:-
తూర్పు : కాకుల సుబ్బారావు గారి భూమి
దక్షిణం : తేలప్రోలు శ్రీనివాసరావు గారి భూమి
పడమర : తేలప్రోలు వేణు బాబుగారి భూమి
ఉత్తరం : P. సత్యనారాయణ గారి భూమి
DHR :- 350000/-
అమీనా విలువ:- 400000/-
JDR విలువ :- NIL
వేలం తేది: 03-07-2025
తదుపరి విచారణ తేది : 10-07-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
న్యాయవాదులు - పర్చూరు

టెండర్ ప్రకటన
గ్రామ పంచాయితి కార్యాలయము -సురారెడ్డిపాలెం
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి. నెం: 01/2025 తేది: 18-06-2025

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం సురారెడ్డిపాలెంగ్రామ పంచాయితీ నందు 2025- 2026 సంవత్సరమునకు తేది:01-07-2025 నుండి 30-06-2026 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సురారెడ్డిపాలెం గ్రామ పంచాయితి కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది :25-06-2025న ఉదయం10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00గంటల వరకు సురారెడ్డిపాలెంగ్రామ పంచాయితీ నందు టెండర్లు స్వీకరించి,26-06-2025న ఉదయం11-00 గంటల గ్రామాపంచాయతి సర్పంచ్, హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.టెండర్ షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రశీదును టెండరు షెడ్యులుకు జతపరచవలెను.ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామపంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	స్వీపర్లు	01-07-2025 నుండి 30-06-2026 వరకు	3	100
2.	టర్న్‌కాక్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	2	100
3.	ఎలక్ట్రీషియన్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	100
4.	**RO** ప్లాంట్ ఆపరేటర్	01-07-2025 నుండి 30-06-2026 వరకు	1	100

షరతులు : 1.పై పోస్టులు శ్రీయుత జిల్లా పంచాయితి అధికారి, ఒంగోలు ప్రకాశం జిల్లా వారి ఉత్తర్వులకు లోబడి అమలులోకి వచ్చును.జిల్లా పంచాయితి అధికారి ఆమోదం ఉత్తర్వుల మేరకు పేమెంట్ చెల్లించబడును.
2.ఏ కారణం చేత నైనా టెండర్లు రద్దు పరుచుటకు ,అమలు పరుచుటకుపంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు .
3.ధరావత్తు వాపసు చేయుటలో ఎలాంటి వడ్డీ చెల్లించబడదు.
4.గ్రామ పంచాయితీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమెవేతనములు చెల్లించబడును .
5.బిల్లు జాప్యములో కూడా ఎలాంటి వడ్డీ చెల్లించబడదు .
6.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్ట్ ను రద్దు చేయు అధికారం గ్రామ పంచాయితి వారికి కలదు.
7.కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమె అమలులో ఉండును.

కోనూరి రాధిక
పంచాయితి కార్యదర్శి, సురారెడ్డిపాలెం
టంగుటూరు (మం), ప్రకాశం జిల్లా

యువకుడు దారుణ హత్య

- మర్మాంగాలు కోసి, హింసించిన వైనం
- హత్య జరిగిన తీరుపై పలు అనుమానాలు
- మృతుడు ఎమ్మార్వోలో డేటా ఎంట్రీ ఆపరేటర్

ప్రజాశక్తి-మద్దిపూడి

మద్దిపూడి కొండ వద్ద యువకుడి హత్య సంచలనం సృష్టించింది. మండల విద్యావనరుల కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేస్తున్న కొళ్ల రాజశేఖర్ (36) దారుణ హత్యకు గురయ్యాడు. కంభం మండలం తురిమెళ్ల గ్రామానికి చెందిన కొల్లా రాజశేఖర్ గత 14 సంవత్సరాలుగా స్థానిక విద్యావనుల కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్నారు. ఎలాంటి వివాదాలు లేకుండా వివాదరహితుడుగా గుర్తింపు పొందిన రాజశేఖర్ బుధవారం ఉదయం తనకు తెలిసిన వారు ఫోన్‌చేసి అల్పాహారం తీసుకు రమ్మని కోరగా తన పల్సర్ బైక్‌పై రాజశేఖర్ మద్దిపూడి కొండ వద్దకు వెళ్లాడు. అనంతరం కొద్ది గంటల వ్యవధిలోనే వృధులగిరి లక్ష్మీనరసింహస్వామి కొండకు వెళ్లే ఆర్చి వద్ద రాజశేఖర్ దారుణ హత్యకు గురైనట్లు స్థానికులు గుర్తించారు. రాజశేఖర్ మర్మావయవాలు కోసి హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. సంఘటన జరిగిన ప్రాంతంలో మృతుడిని పైశాచికంగా

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

హింసించి కారుకు కట్టి చిల్లచెట్లలో ఈడ్చుకు వెళ్లిన ఆనవాళ్లు ఉన్నాయి. ఈ సందర్భంగా కారుకు సంబంధించిన ఆనవాళ్లు పోలీసులకు లభించాయి. మృతుడు వాడిన పల్సర్ బండి, సెల్‌ఫోన్ సంఘటన స్థలంలో పడి ఉన్నాయి. అత్యంత జుగుప్సాకరమైన ఈ సంఘటన పొదిలి ప్రాంతంలో సంచలనం సృష్టించింది. ఈ హత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కనిగిరి డిఎస్‌పి పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ఐ అనూక్, ఏఎస్ఐ రవికుమార్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మొదట ప్రమాదంగా భావించినా సంఘటన జరిగిన తీరు, అత్యంత పాశవికంగా ఉండడంతో హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. జిల్లా కేంద్రం నుంచి వచ్చిన జాగిలాలు స్థలాన్ని పరిశీలించి వాసన చూసి వెను దిరిగాయి.

పోలీసుల అదుపులో నిందితులు..?

మద్దిపూడి హత్య ఘటన నేపథ్యంలో నిందితులుగా భావిస్తున్న ఆగంతకులు పారిపోతూ కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు చిక్కినట్లు సమాచారం. హత్య జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే కొమరోలు పోలీసులకు లొంగి పోయినట్లు కూడా చెబుతున్నారు. మృతుడికి తెలిసిన వారే నమ్మకంగా ఈ హత్యకు కుట్ర పన్నినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి-మార్కాపురం

సలీమా

యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మార్కాపురం పట్టణంలోని కరెంటు ఆఫీసు వెనుక వైపు ప్రాంతంలో బుధవారం జరిగింది. ఆ ప్రాంతానికి చెందిన దూదేకుల సలీమా (20) ఇంట్లో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆరోగ్యం సరిగ్గా లేని కారణంగా ఆత్మహత్య చేసుకుందని తండ్రి సిద్దయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ ఎస్ఐ ఎం.సైదుబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-పెద్దారవీడు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన సంఘటన మంగళవారం రాత్రి మండలంలోని తోకపల్లి వద్ద జాతీయ రహదారిపై జరిగింది. పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌లో ఎన్.రమణ, వెంకటేశ్వర్లు హోంగార్డులు పనిచేస్తున్నారు. వారిద్దరు మంగళవారం రాత్రి హనుమాన్‌జంక్షన్ (కుంట)లో విధులకు మోటార్ సైకిల్‌పై బయలుదేరారు. తోకపల్లి వద్దకు వెళ్లగా రహదారిపై మద్యం తాగి ఓ యువకుడు పడిపోయి ఉన్నాడు. గమనించిన హోంగార్డులు అతడిని పక్కకు తొలగించే పనిలో ఉన్నారు. వారికి సాయంగా యర్రగొండపాలెం వైపు నుంచి మోటార్ సైకిల్‌పై వస్తున్న మాబు సాయం అందిస్తున్నాడు. ఈ క్రమంలో వెనుక వైపు నుంచి డిసిఎం వాహనం వచ్చి ఢీకొనడంతో హోంగార్డు ఎన్.రమణ తీవ్రంగా గాయపడ్డాడు. మాబు కూడా గాయాలయ్యాయి. మరో హోంగార్డు వెంకటేశ్వర్లు మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పెద్దారవీడు ఎస్ఐ పి.అనిల్‌కుమార్ గాయపడిన రమణను నరసరావుపేట వైద్యం కోసం తరలించారు.

బస్సు, బైక్ ఢీ.. ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం

ఆర్‌టిసి బస్సు, మోటార్ సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో మోటార్ సైకిలిస్టుకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బోడపాడు రోడ్డులో బుధవారం జరిగింది. ఈ ప్రమాదంలో నలబోతుల లక్ష్మయ్య (రైల్వే ఉద్యోగి) తీవ్రంగా గాయపడ్డారు. అర్ధవీడు మండలానికి చెందిన రైల్వే ఉద్యోగి నలబోతుల లక్ష్మయ్య కరిచేడులో విధులు ముగించుకుని మోపెడ్‌పై మార్కాపురం వస్తున్నాడు. మార్కాపురం నుంచి బోడపాడు వైపు ఆర్‌టిసి బస్సు ప్రయాణిస్తోంది. రాక్‌వెల్ స్కూల్ దాటిన తరువాత మూలమలుపు వద్ద మోటార్ సైకిల్-ఆర్‌టిసి బస్సు ఢీకొన్నాయి. క్షతగాత్రుడు లక్ష్మయ్యను మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి ఎస్ఐ డాక్టర్ ఎం.రాజమోహన్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'బ్లాక్ బర్లీ' కొనుగోళ్లు నేటి నుంచే..

(మొదటిపేజీ తరువాయి)

పర్చూరులో రెండు కొనుగోలు కేంద్రాలు, చీరాలలో ఒక కొనుగోలు కేంద్రం ద్వారా మార్క్‌ఫెడ్ కొనుగోళ్లు చేపడుతుందన్నారు. హెచ్‌డిఆర్, హెచ్‌డిఎం రకాలను ఒకే క్యాటగిరీ కిందకు తీసుకుని క్వింటా ధర రూ.12 వేలుగా ధర నిర్ణయించినట్లు చెప్పారు. హెచ్‌డిఎక్స్ రకం పొగాకు క్వింటా ధర రూ.6 వేలుగా ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. పొగాకు రైతుల పంటల వివరాలు నిక్కచ్చిగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లావ్యాప్తంగా 67,132 ఎకరాలలో బ్లాక్‌బర్లీ పొగాకు పంట సాగు చేయగా, ఈ-క్రాప్‌లో కేవలం 50,513 ఎకరాలనే నమోదు చేయడమేమిటని వ్యవసాయ శాఖ అధికారులను నిలదీశారు. కేవలం 28,019 రైతుల వివరాలను మాత్రమే ఈ క్రాప్ లో నమోదు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ సిబ్బంది సరిగా పనిచేయడం లేదని మందలించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తప్పులతడకలుగా రైతుల వివరాలు నమోదు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారంలోగా పొగాకు రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలన్నారు.

బ్లాక్ బర్లీ సాగుతో తీవ్రంగా నష్ట పోతున్న రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. రైతు ప్రభుత్వం కావడంతో పొగాకును రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా కొనుగోలు చేస్తుందన్నారు. పొగాకు కొనుగోలుకు రూ.300 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. 25 మిలియన్ కేజీలను కొనుగోలు చేయాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం ఆలోచన కనుగుణంగా పనిచేయాలన్నారు. రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం విశేషంగా కషి చేస్తుందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న పొగాకును వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాముల్లో భద్రపరుస్తున్నట్లు చెప్పారు.

రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో సహకరించాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకష్ణ, మార్క్ ఫెడ్ అధికారి కరుణశ్రీ, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, వ్యవసాయ, మార్క్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

వైసిపిలో తీవ్ర కలకలం

(మొదటిపేజీ తరువాయి)

పర్యటనలోనూ ఆయన కీలకంగానే ఉన్నారు. తర్వాత పార్టీ శ్రేణులపై కేసులు పెట్టిన సందర్భంగా పొదిలి వెళ్లి వారిని పరామర్శించే యత్నం చేయగా పోలీసులకూ, ఆయనకూ వాగ్వాదం కూడా జరిగింది. ఆ వ్యవహారం కూడా చర్చగా మారింది. పార్టీ నేతలతో కలిసి కార్యక్రమాలు నిర్వహించడంలో క్రియాశీలకంగానే ఉన్నారు. ఏదేమైనా ఆయన అరెస్టు ఇప్పుడు పార్టీ శ్రేణుల్లో కలకలం రేపింది. ఈ పరిణామాలు పార్టీ నేతల్లోనూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు అందరూ చెవిరెడ్డి అరెస్టును ఖండించారు.

గంజాయి ముఠా గుట్టురట్టు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అమ్మే ముఠాను చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ అభినందనలు తెలియజేశారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో సిఐ ఏ.నాగరాజు మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ ఆదేశాలు, ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు సూచన మేరకు తాను ప్రత్యేక బృందం ఎస్ఐ సాంబశివరావు, సుబ్రహ్మణ్యం, సిబ్బందితో దర్యాప్తు చేపట్టామన్నారు. ఒంగోలు సీతారాంపురం కొండపై ఉన్న రామాలయం గుడి వద్ద కుక్కల గోవర్ధన్ రెడ్డి, రాజేష్ నాయక్, షేక్ ముజీర్, ఒడిశాకు చెందిన మహేశ్వర్ మురుడీ ద్వారా గంజాయి తెప్పించి దానిని అమ్మి, అక్రమంగా లాభపడే ఉద్దేశంతో కొండపైకి తీసుకొచ్చారన్నారు. అందరూ గంజాయిని విడివిడిగా పంచుకునే క్రమంలో సమాచారం తెలుసుకున్న తాను సిబ్బందితో కలసి మధ్యవర్తుల సమక్షంలో వారిపై దాడి చేసి మొత్తం 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సిఐ నాగరాజు

చేశామన్నారు. గంజాయి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.25 వేలు ఉంటుందన్నారు. అరెస్ట్ అయిన నిందితులలో బాపట్ల జిల్లా చిన్న గంజాంకు చెందిన కుక్కల గోవర్ధన్ రెడ్డి, ఒడిశాకు చెందిన రాజేష్, అదే రాష్ట్రానికి చెందిన మహేశ్వర్ మురుడి, ఒంగోలు బండ్లమిట్టకు చెందిన షేక్ ముజీర్‌ను ఉన్నారన్నారు. గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకున్న ఒంగోలు వన్‌టౌన్ సిఐ ఏ.నాగరాజు, ఎస్ఐ సాంబశివరావు, సుబ్రహ్మణ్యం, సిబ్బందిని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ అభినందనలు తెలియజేశారు.

ఆక్వా సాగులో నీటి నాణ్యత ముఖ్యం

ప్రజాశక్తి-టంగుటూరు

ఆక్వా సాగులో నీటి నాణ్యత చాలా ముఖ్యమైనదని శ్రీనిధి ఫిషరీస్ పాలిటెక్నిక్ కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ వాయల విజయరత్నం తెలిపారు. ఒంగోలు మినీ బైపాస్‌లోని అమేజింగ్ బయోటెక్ ఆక్వా ల్యాబ్‌ను విద్యార్థులు సందర్శించి ల్యాబ్‌లో జరిగే టెస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ రొయ్యలు సాగు చేసే ముందు తప్పనిసరిగా నీటి నాణ్యతను సరిచేసుకోవాలన్నారు. దీని ద్వారా ఆక్వా రైతులు మంచి దిగుబడును పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. అమేజింగ్ బయోటెక్ ఆక్వా ల్యాబ్ ఇన్చార్జ్ జై షణ్ముఖి పలు టెస్టులు గురించి వివరించారు. ల్యాబ్ ఇన్చార్జి జై షణ్ముఖి కూడా శ్రీనిధి ఫిషరీస్ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థి కావడం అభినందనీయమని తెలిపారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మద్యం దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-చీమకుర్తి

మద్యం దుకాణాల్లో చీమకుర్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుకన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఆయా మద్యం దుకాణాలను పరిశీలించి వాటిలో మద్యం బాటిల్స్, ఎమ్మార్పీ రేట్లు, క్రాస్ చెకింగ్ చేశారు. ఎలాంటి ఎమ్మార్పీ రేట్ల ఉల్లంఘన జరగలేదని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సీసాలను ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని, షాపులు సమయపాలన పాటించాలని పేర్కొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు

సచివాలయ ఉద్యోగుల బదిలీలను పున:పరిశీలించాలి

ప్రజాశక్తి-కనిగిరి

ప్రభుత్వం చేపట్టనున్న ఉద్యోగుల బదిలీలను పున:పరిశీలించాలని బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం ఉద్యోగులు మున్సిపల్ కమిషనర్ డానియేలు జోసెఫ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుంచి ఒకే చోట పని చేస్తున్న ఉద్యోగస్తులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని, అయితే ఆ బదిలీలు ఒకే మండలం కాకుండా ఇతర మండలాలకు బదిలీ చేస్తున్నట్లు ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. అలా చేయడం వల్ల దాదాపు 100 కిలోమీటర్లు మేర ప్రయాణం చేయాల్సి వస్తుందని మాకు వస్తున్న జీతాలతో సాధ్యపడదని ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా విడుదల చేసిన జీవోను పున:పరిశీలించి ఒకే మండలంలో బదిలీలు జరిగేలా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

పోరాట యోధుడు 'మోటూరు'

(మొదటిపేజీ తరువాయి)

పోటీ చేసి గెలిచారన్నారు. 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డాక శాసనసభలో ఉపనాయకుడిగా వ్యవహరించారని చెప్పారు. నిరంతరం రైతు, కార్మిక ఉద్యమాల్లో ఉన్న వ్యక్తి హనుమంతరావు జీవితం నేటితరంకు ఆదర్శమన్నారు. ప్రజాసమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండేవాడని, చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా, బంజరు భూములు పేదలకు పంపిణీ చేయాలని పెద్ద ఎత్తున పోరాటాలు నడిపారని చెప్పారు. అనంతరం మోటూరు వర్ధంతిని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం పమిడిముక్కల లక్ష్మణరావు స్తూపం వద్ద పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య, చిక్కాల మణిలాల్, భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మండలాల కమిటీ సభ్యులు ముదుగుడు సత్యనారాయణ, గోళ్ల నాగరాజు, దీపాల సత్యనారాయణ, పి.మనోజ్ కుమార్, బొనిగల ఆగస్టీన్ నాగమల్లేశ్వరరావు, బివిలోకే ప్రసాద్, ముమ్మినేని నాగేశ్వరరావు, బొనిగల సుబ్బారావు పాల్గొన్నారు.

తల్లికి వందనం వర్తింపజేయాలి

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు

ప్రజాశక్తి - అద్దంకి

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ పురపాలక కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు తల్లికి వందనం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అధికారానికి రాకముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. పట్టణ ప్రాంతంలో నెలకు రూ.25వేల లోపు ఆదాయం ఉన్న వారికి సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా చట్టాలు రూపొందించాలని కోరారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. వెంటనే కార్మికులుగా గుర్తించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ భాగంలో పని చేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో కార్మికులు అందరినీ ఏకం చేసి ఆందోళన, పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పురపాలక మేనేజర్ శ్రీదేవికి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి ఆదాం, యూనియన్ అద్దంకి అధ్యక్షులు గాలి భీష్మ, దాసరి వీరయ్య, కె నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ వర్కర్స్ అధ్యక్షులు ఉసురుపాటి సామేలు, కార్యదర్శి వి జాన్ మారుతి మార్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు

దివ్యాంగులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న దాతలు

విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక చైతన్య మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బదిరుల ఆశ్రమ పాఠశాల్లోని విద్యార్థులకు శ్రీ విశ్వకర్మ సిద్ధు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 1నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పలకలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్ధు సేవ ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఇలాంటి పిల్లల మధ్య సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీ విశ్వకర్మ సిద్ధు సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు సిద్ధు సుబ్బారావు, పాఠశాల నిర్వాహకురాలు, ఆరోగ్యం సేవా ట్రస్టు డైరెక్టర్లు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

హద్దులు నిర్ణయిస్తున్న ఆర్‌డిఒలు రాజ్యలక్ష్మి, స్వాతి

వివాదాస్పద గ్రామాల మధ్య హద్దులు నిర్ణయం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని జువ్వలపాలెం, కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం ఆముదాల లంక గ్రామాల మధ్య ఇసుక తవ్వకాల్లో ఏర్పడిన వివాదం నేపథ్యంలో రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి, మచిలీపట్నం ఆర్డీఓ స్వాతి ఆయా గ్రామాలను సందర్శించారు. కృష్ణానదిలో ఇసుక తవ్వకాల్లో ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించారు. కృష్ణా నదిలో ఇసుక తవ్వకాలకు రెండు గ్రామాల మధ్య హద్దులు ఏర్పాటు చేశారు. ఇసుక తవ్వకాలకు సరిహద్దులు నిర్ణయించి జెండాలు పాతారు. కార్యక్రమంలో తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, వేమూరు సిఐ పసుపులేటి రామకృష్ణ, ఎస్ఐలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు బదిలీలు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని నాలుగు పంచాయితీల్లో డిడిఓ సెక్రెటరీలకు బదిలీలు జరిగాయి. వేటపాలెం పంచాయతీ సెక్రటరీగా రామన్నపేటలో విధులు నిర్వహిస్తున్న బాలిగ సురేంద్ర ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. రామన్నపేట సెక్రటరీగా స్వర్ణ పంచాయితీలో పనిచేస్తున్న నాదెండ్ల చక్రవర్తి బాధ్యతలు స్వీకరించారు. నూతలపాడు సెక్రెటరీగా పనిచేస్తున్న కట్టరాణి అక్కయ్యపాలెం సెక్రెటరీగా చార్జి తీసుకున్నారు. చల్లారెడ్డిపాలెం సెక్రటరీగా యద్దనపూడి నుండి వచ్చిన సంపత్ బాధ్యతలు స్వీకరించారు. చల్లారెడ్డిపాలెం సెక్రటరీగా కొనసాగుతున్న వేమూరి రామ్మోహనరావు సింగరాయకొండ సెక్రటరీగా బదిలీపై వెళ్లారు. వేటపాలెంలో పనిచేస్తున్న మోతుకూరి రంగారావు సంతమాగులూరు మండలం వెల్లలచెరువు సెక్రటరీగా బదిలీ అయ్యారు. ఆయా పంచాయతీల్లో బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శులను కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు.

బాధ్యతలు స్వీకరించిన వేటపాలెం సెక్రటరీ బాలిగ సురేంద్ర

సిపిఎం అగ్రనేత 'మోటూరు'కు ఘన నివాళి

ప్రజాశక్తి - రేపల్లె

సిపిఎం అగ్రనేత, రేపల్లె తొలి శాసన సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 24వ వర్ధంతి స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. తొలుత మోటూరు హనుమంతరావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో కమ్యూనిస్టు అగ్రనాయకులుగా, రాజ్యసభ సభ్యునిగా, రేపల్లె తొలి శాసన సభ్యుడు మోటూరు హనుమంతరావు పాత రేపల్లె తాలూకా వెల్లటూరులో ఒక పేద రైతు కుటుంబంలో జన్మించారని అన్నారు. ప్రజాశక్తి తెలుగు పత్రిక స్థాపకుడు, సంపాదకునిగా సేవలు అందించారని చెప్పారు. 1948లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఎన్నికయ్యారని అన్నారు. 1952లో రేపల్లె నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీచేసి గెలిచారని అన్నారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డాక శాసనసభలో ఉపనాయకుడిగా వ్యవహరించారని చెప్పారు. తుదిశ్వాస విడిచే వరకు పోరాటాలు నడిపిన వ్యక్తి మోటూరు హనుమంతరావని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై కిషోర్, కె ఆశీర్వాదం, డి అగస్టిన్, కె సాయిప్రసాద్, వెంకట్రావు, కె రమేష్, యు రామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

మోటూరు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

విద్యార్థినిని అభినందిస్తున్న కత్తెర సురేష్ కుమార్

కెఎస్‌కె కళాశాల విద్యార్థినికి ప్రతిభ అవార్డు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలులోని కెఎస్‌కె జూనియర్ కళాశాల విద్యార్థిని కాగిత చంద్రలీలకు ఈ ఏడాది ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించినందుకు ప్రభుత్వం నుండి ప్రతిభా అవార్డు, నగదు పురస్కారం లభించింది. ఈ మేరకు బుధవారం కళాశాలలో చంద్రలీలను కళాశాల కరస్పాండెంట్ కత్తెర సురేష్ కుమార్ అభినందించారు. అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆమె చదువుపట్ల మక్కువతో 10వ తరగతిలో 526 మార్కులు సాధించి కెఎస్‌కె కళాశాలలో హెచ్‌ఈసీ గ్రూపు తీసుకొని 959 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఆమె తల్లి అంగన్వాడీ కార్యకర్త కాగా తండ్రి గత కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. అయినప్పటికీ పేదరికం తన చదువుకు అడ్డుకాదనే దృక్పథాన్ని చంద్రలీల నిరూపించింది. ప్రభుత్వం అందించిన పురస్కారం లభించటం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు, ఆశీస్సులు తెలిపారు. 10వ తరగతిలో వచ్చిన మార్కులను బట్టి ఎంపీసీ లేదా బైపీసీ గ్రూపును తీసుకొని ఇంటర్మీడియట్ అభ్యసించాలని అనేక మంది ఆమెకు సూచించారు. కానీ తన లక్ష్యసాధన సివిల్స్ సాధించి ఐఎఎస్ కావాలన్న లక్ష్యంతో ఇంటర్మీడియట్‌లోనే హెచ్‌ఈసీ గ్రూపును తీసుకొని దానిలో కూడా అత్యధిక మార్కులు సాధించింది. బిఎలో చేరి పొలిటికల్ సైన్స్ సబ్జెక్ట్ తీసుకుని తన లక్ష్యానికి అనుగుణంగా ఐఎఎస్ వైపు విద్యను అభ్యసించి కలెక్టర్ సాధించాలనే పట్టుదలతో ఉన్నట్లు విద్యార్థిని చంద్రలీల చెప్పింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సురేష్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థిని చంద్ర లీల ఆర్ట్స్ గ్రూపులో ఎన్ని మార్కులు సాధించటం అభినందనీయమన్నారు. కాగా ప్రభుత్వం అందించిన ప్రతిభా పుష్కర నగదు బహుమతి కూడా సాధించటం కళాశాలకే గర్వకారణం గా ఉందన్నారు. విద్యార్థిని చంద్రాలేలకు ఇదే కళాశాలలో డిగ్రీ సీటును కేటాయించి ఆమెకు అధ్యాపకులు ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆమెకు అవసరమైన సివిల్స్ మెటీరియల్ తామే ఉచితంగా అప్పగించి తమ కళాశాల నుండి ఐఎఎస్ సాధించే విధంగా అవసరమైన ప్రణాళిక సిద్ధం చేస్తామని చెప్పారు. విద్యార్థిని పట్ల అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించి విద్యాబోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎంఎల్ సునీత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాచర్ల భాస్కర్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ విక్టర్ పాల్, కెఎస్‌కె విద్యా సంస్థల చైర్మన్ డేవిడ్ యశ్వంత్ పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - చీరాల

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా జులై 9న చేపట్టిన జాతీయ సార్వత్రిక సమ్మె కార్మికులందరూ ఐక్యంగా జయప్రదం చేయాలని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు పట్టణ సమావేశం ఎన్ బాబూరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్స్‌రద్దు – కోర్కెల సాధనకై జులై 9న జాతీయ సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చారని, ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు వెట్టిచాకిరికి బలవుతారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8గంటల పని దినం కోల్పోతారని అన్నారు. కార్మికులను తొలగించే అధికారం యజమానులకు వస్తుందని, సమ్మె చేయటం నేరం కింద వస్తుందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 8గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమని అన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి జనసేన కూటమి ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ అమలు జరిపితే పతనం కాక తప్పదని హెచ్చరించారు. అందుకే జులై 9న దేశంలో కోట్లాది మంది సమ్మెలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకునేదాకా పోరాటం కొనసాగించాలని అన్నారు. సమావేశంలో సిఐటియు నాయకులు జి సుధాకర్, ఆర్‌వి‌ఎస్ రామిరెడ్డి, కె నీలాంబరం, ఎం శివ నాగరాజు, కె ఏసు రత్నం, సులోచన, సంధ్య, అరుణ, వెంకటేశ్వరమ్మ, పోతురాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు

పుట్టావారిపాలెంలో అన్నదానం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెంలో గంగమ్మ తిరుణాల వార్షికోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. గ్రామం భక్తులతో కిట కిటలాడింది. పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ సందర్భంగా సర్పంచి సన్నెబోయిన గురు యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసీపీ మండల కార్యదర్శి ఊట్ల నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, పులిహోర, భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. అనంతరం నాయకులు గాజుల పుల్లయ్య, నాలి రామారావు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

త్వరితగతిన భూసేకరణ పూర్తిచేయాలి

అధికారులకు జేసీ ఆర్.గోపాలకృష్ణ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మండలం గుండాయపాలెం, దేవరంపాడు గ్రామ ప్రభుత్వ భూములలో నిర్మించనున్న పర్యాటక కేంద్రం, బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తిచేయాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం గుండాయపాలెం, దేవరంపాడు సర్వే నెంబర్ 449/ఏలోని ప్రభుత్వ భూములలో పర్యాటక కేంద్రం, బకింగ్ హాం కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు సంయుక్త కలెక్టర్ రెవెన్యూ, సర్వే, గ్రామ పెద్దలతో కలసి స్థలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గుండాయపాలెం, దేవరంపాడులో పర్యాటక కేంద్రం, బకింగ్ హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరిగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మిప్రసన్న, ఒంగోలు రూరల్ తహశీల్దార్ నాయబ్‌రసూల్, సర్వేయర్ విష్ణువర్ధన్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

స్థలాలు పరిశీలిస్తున్న జేసీ, ఆర్డీవో

చెవిరెడ్డి అరెస్టుకు వైసిపి నేతల ఖండన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వైసీపీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అక్రమ అరెస్టును ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి బుధవారం నాడు ఎక్స్ వేదికగా ఖండిస్తూ ట్వీట్ చేశారు. భాస్కర్ రెడ్డి వంటి వ్యక్తిని అక్రమంగా లిక్కర్ స్కామ్‌లో ఇరికించి అరెస్టు చేయటం చాలా దురదృష్టకరమన్నారు.

– చెవిరెడ్డి భాస్కరరెడ్డి అక్రమ అరెస్టును వైసిపి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు, పార్టీ ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.వి.రమణారెడ్డి, కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఆంధ్రప్రదేశ్‌నూ కాపాడాలని, తాము చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వెంటే ఉంటామని ప్రకటించారు.

గురుకులాల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాలల కార్యదర్శి ప్రసన్న వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19 నుంచి ఆయా పాఠశాలల్లో ఈ దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 25 తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 6వ తరగతిలో 3,095 సీట్లు, 7వ తరగతిలో 1255 సీట్లు, 8వ తరగతిలో 882 సీట్లు, 9వ తరగతిలో 875 సీట్లు ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు.

నాటక రంగానికి వన్నె తెచ్చిన 'నాగినేని'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నాటక రంగంలో సంగీతం, సాహిత్యం, నాట్యం, నటన, రచన దర్శకత్వం వంటి విభాగాలలో స్ఫూర్తిదాయకమైన బాధ్యతలు నిర్వహించిన నాగినేని నరసింహారావు నాటక రంగానికి వన్నెతెచ్చిన ముద్దుబిడ్డని పలువురు నాటక ప్రముఖులు, కవులు సాహితీవేత్తలు పేర్కొన్నారు. నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సివిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో స్వర్గీయ నాగినేని నరసింహారావు 17వ వర్ధంతి సభ బుధవారం జరిగినది. సంస్థ అధ్యక్షులు మిడసల మల్లికార్జున రావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి అసోసియేషన్ కార్యదర్శి కనమాల రాఘవులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా శ్రీకష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్‌బాబు మాట్లాడారు. కార్యక్రమంలో విశ్రాంత జిల్లా అటవీ శాఖ అధికారి నారాయణ, విశ్రాంత ఆదాయపు పన్ను అధికారి మెడబలిమి సాంబశివరావు పాల్గొన్నారు.

మగ్గంవర్క్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు రూడ్‌సెట్ సంస్థలో ఈ నెల 23 నుంచి 31 రోజుల పాటు మగ్గంవర్క్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ పి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు ఉమ్మడి ఒంగోలు జిల్లా గ్రామీణ ప్రాంతాలకూ చెంది ఉండి ఆధార్ కార్డ్, మరియు రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. శిక్షణాకాలంలో భోజనం, వసతి ఉచితంగా కల్పించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు 8309915577 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

'సాంస్కృతిక వారసత్వంలో యోగా అంతర్భాగమే..'

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

యోగా భారతీయ సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమే అని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం ఏకేయూ కళాశాల ఆవరణలో నిర్వహించిన యోగాసనాలను ఆయన పరిశీలించారు. ఈ నెల 21న విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ ట్రైనర్ ను వి సి ప్రొఫెసర్ మూర్తి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్‌రావు, సిడిసి డీన్ ప్రొఫెసర్ సోమశేఖర, ఎన్‌ఎస్–ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్, పీడీ సయ్యద్ ఆశీఫుద్దీన్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల నిలువుదోపిడీ

చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-కంభం

కంభంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో ఏర్పాటుచేసిన దాఖలాలు లేవు. పాఠ్యపుస్తకాలపై పాఠశాల పేరు వేసుకొని పుస్తకాలు, పాఠశాల యూనిఫాం బయట కొనడానికి వీలు లేదు అనే విధంగా తీర్చిదిద్దుకున్నారు. ఒక విద్యార్థి ప్రైవేట్ పాఠశాల మెట్టు ఎక్కాడంటే అంతే ఇక అక్కడి నుండి మొదలుకొని పాఠశాల ఫీజు, యూనిఫామ్, పుస్తకాలు, మరియు వ్యాన్ ఫీజులు అంటూ నిలువునా దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం పట్టణ ప్రాంతాలలో మరియు గ్రామీణ ప్రాంతాలలో ఒక ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఎంత ఫీజు తీసుకోవాలి అనే విధానాలపై ప్రభుత్వం నియమ నిబంధనలు పెట్టినా.. వాటిని పక్కనపెట్టి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వారికి నచ్చినట్లుగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. సంబంధిత విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకున్న దాఖలాలు కూడా లేవు. ఒకటో తరగతి విద్యార్థికి పది వేల నుండి 15 వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు. పుస్తకాలు తరగతిని బట్టి రూ.3 వేల నుండి రూ.8 వేల వరకు వసూలు చేస్తున్నారు.

ఓ ప్రైవేటు పాఠశాలలో పుస్తకాల కోసం వేచి ఉన్న తల్లిదండ్రులు

చర్యలు తీసుకుంటాం..

కంభం ఎంఇఒ-1 మాల్యాద్రి

ఇక్కడి ప్రైవేట్ పాఠశాలలకు ఎన్నిసార్లు చెప్పినా.. వాళ్ల తీరు మారటం లేదు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం.

కుల దురహంకారంతో

కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభలా.?

- కృష్ణమ్మ, పార్థసారథిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆదోని మండలం, దనాపురంలో దళిత సర్పంచిని అవమానించిన ఎమ్మెల్యే పార్థసారథి, తెలుగుదేశం నాయకులు కష్ణమ్మపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ బుధవారం నాడు డిమాండ్ చేశారు. ఆదోని మండల పరిధిలోని దనాపురం గ్రామంలో ఈ నెల 16న సోమవారం సాయంత్రం కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనకు సంబరాలు జరుపుకుంటూ.. నడి వీధిలో గుడి దగ్గర జరిగిన సభలో దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్‌ను అవమానించడం అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. దళితుడైన సర్పంచి చంద్రశేఖర్ వేదిక దగ్గరికి వచ్చినా వేదిక పైకి పిలవకుండా కిందే నిలబెట్టి మాట్లాడడం అంటరానితనాన్ని అక్షరాలా పాటిండానికి సంకేతం అన్నారు. ఆదోని ఎమ్మెల్యే రోజువారీగా గట్టిగా మాట్లాడే వట్టి మాటలను కట్టిపెట్టి, ఆదోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న అంటరానితనాన్ని రూపుమాపే చర్యలు చేపట్టాలన్నారు.

టెక్నాలజీతో లాభసాటిగా వ్యవసాయం

- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా
- రాయితీపై పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక దష్టి సారించినట్లు ఆమె తెలియజేశారు. బుధవారం ప్రకాశం భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర – 2047 విజన్ డాక్యుమెంట్ ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. వ్యవసాయం, అనుబంధ రంగాలను జిల్లా అభివద్ధికి ప్రధాన చోదక శక్తిగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యముగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వ్యవసాయంలో వస్తున్న కొత్త ధోరణులను రైతులు గమనిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించడం ద్వారా మెరుగైన దిగుబడి సాధించి సాగును లాభసాటిగా మార్చుకోవచ్చని సూచించారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగతంగా రైతులకు ఉపయోగపడేలా రాయితీపై యంత్ర పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. 2024 – 25 సంవత్సరంలో జిల్లాలో 1257 మంది రైతులకు రూ.6.05 కోట్ల విలువైన యంత్ర పరికరాలను అందించినట్లు తెలిపారు. ఇందులో రూ.2.75 కోట్లను రాయితీగా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతుల అవసరాలను తెలుసుకొని వారికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు తెలిపారు. సాగుకు అవసరమైన ఎరువులు, రసాయనాల సరఫరాలో కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అర్హులైన రైతులకు డ్రోన్లు, స్ప్రేయర్లు, సాదా, ఎద గొర్రులను, కలుపుతీత పరికరాలను కలెక్టర్ పంపిణీ చేశారు. వీటిని వినియోగించడం ద్వారా తమకు కలిగే ప్రయోజనాలను రైతులు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, సాంకేతిక సిబ్బంది, పనిముట్ల పంపిణీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

యంత్ర పరికరాలను రైతులకు అందజేస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

యంత్ర పరికరాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

పొగాకు కొనుగోళ్లలో కాలయాపనపై నిరసన

ఇంకొల్లు మార్కెట్ యార్డు వద్ద రైతుల ధర్నా

ప్రజాశక్తి - ఇంకొల్లు

హెచ్‌డి నల్లబర్లి పొగాకు మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల రామ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. నల్లబర్లీ పొగాకు కొనుగోలులో కాల యాపనకు నిరసనగా స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద రైతులు బుదవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ మూడు నెలల నుండి రైతుల పోరాటాలతో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా బర్లి పొగాకు కొనుగోలు చేసేందుకు సిద్ధపడిందని అన్నారు. అయితే తీవ్ర జాప్యం చేస్తున్నందువలన రైతుల్లో అనుమానాలు, సందేహాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆంక్షలు లేకుండా రైతులకు

ధర్నాలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు కందిమల్ల, తలపనేని, రైతులు

గిట్టుబాటు అయ్యే ధరకు కొనుగోలు చేయాలని అన్నారు. రైతులంతా ఐక్యంగా పోరాడితేనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. నిబంధనలు, గ్రేడ్ల ప్రస్తావన లేకుండా మొత్తం పొగాకు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం రైతు సంఘాలతో చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకు నిల్వలను నిబంధనలకు అతీతంగా కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం కొద్దిసేపు రాస్తారోకో చేశారు. త్వరగా కొను గోలు కేంద్రాలు ప్రారంభించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో మాదాల అంజ య్య, అన్నెం అదియ్య, నల్లతోటి భాను ప్రసాద్, నల్లపు రంగారావు, కరుణ, వెంకట్రావు, జాను, సుబ్బరామయ్య, సోమయ్య, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. ఇంకొల్లు సీఐ రమణయ్య ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్తగా పోలీసులు పర్యవేక్షణ నిర్వహించారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడుకోవాలి

రైతులతో మాట్లాడుతున్న వేటపాలెం ఎఒ ఎం సరిత

ప్రజాశక్తి - వేటపాలెం

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడుకోవాలని ఎఒ ఎం సరిత తెలిపారు. మండలంలోని అక్కయ్యపాలెం, కొత్తపేట-2 రైతు సేవ కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంకు సంబంధించి ఈకెవైసి గురించి వివరించారు. భూసారాన్ని పెంచటానికి పచ్చ రొట్ట విత్తనాలు సబ్సిడీలో ఉన్నాయని తెలిపారు. రసాయన ఎరువులు అధిక మోతాదులో వాడుకోవద్దని సూచించారు. ఖరీఫ్ సంబంధించి ఏదైనా పంట వేస్తే పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. పంటల్లో ఏమైనా చీడ, పీడలు ఉన్నట్లయితే వాటి నివారణ చర్యలు గురించి సంప్రదించాలని సూచించారు. అనంతరం బీర, సొరకాయ చెట్లను పరిశీలించారు. వాటిలో చీడ పీడల గురించి చర్చించారు. కార్యక్రమంలో విఎఎ శివనాగు బాబు, స్వాతి, ఐసిఆర్‌పిలు సురేఖ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని ఈపూరు, కొల్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎఒ వి నరేంద్రబాబు రైతులతో మాట్లాడుతూ అర్హులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులపై అవగాహన కల్పించారు. వాటి వల్ల ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఎన్ శ్రీనివాసరావు, సెక్రెటరీ పాల్గొన్నారు.

నిజాంపట్నం : శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని వ్యవసాయ అధికారి సిహెచ్ విజయ రాజు అన్నారు. బావాజీపాలెం, నిజాంపట్నం రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, విత్తన శుద్ధి, భూసార పరీక్షలు గురించి వివరించారు. పశు వైద్య అధికారి షేక్ కరిముల్లా పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులు, నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో విఎఎ ఎన్ సుధారాణి, ఎంపీఈఒలు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కొల్లూరు ఎఒ వి నరేంద్రబాబు

మాట్లాడుతున్న నిజాంపట్నం ఎఒ విజయరాజు

వెల్లటూరు కెనాల్ పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు కెనాల్ కాలువ పూడిక తీసి కట్టలు మరమ్మతులు చేసే పనులను డిసి అధ్యక్షులు వై కరుణ శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సాగునీరు, మురుగునీటి కాలువలు ఊడిపోవడంతో అధిక వర్షాలకు నీరు బయటకు వెళ్లే మార్గం లేక పంట పొలాలు నీట మునిగి రైతులు దెబ్బతింటున్నారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వ పాలనలో రైతుల సౌకర్యార్థం సాగునీటి, మురుగు నీటి కాలువల పూడికతీత చేపట్టి కట్టలు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఈ పి వీరయ్య, టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందరరావు, పట్టణ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరావు, ఎస్సీ సెల్ వేమూరు కార్యదర్శి పోకూరి సురేంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు ఇబ్రహీం బేగ్, తెలుగు యువత నాయకులు ఎడ్ల చిట్టిబాబు, లంక మురళి పాల్గొన్నారు.

వెల్లటూరు ఛానల్ పూడికతీత ప్రారంభిస్తున్న కరుణ శ్రీనివాసరావు

నేడు అద్దంకి పట్టణంలో విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో కొత్తగా విద్యుత్తు టవర్ లైన్ నిర్మాణ పనుల కారణంగా కొత్తదామావారి పాలెం, నరసరావుపేట రోడ్డు, పెద్ద మసీదు సెంటర్, భవాని సెంటర్ చుట్టుపక్కల ప్రాంతాలకు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు విద్యుత్తు కోతకు ముందే వాడుక అవసరాలకు నీటిని ట్యాంకుల్లో నింపుకోవడం, ఇతర ముందస్తుగా విద్యుత్తు ఆధారంగా చేసుకునే పనులు చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు గమనించి ముందస్తు ఏర్పాటు చేసుకుని సిబ్బందికి సహకరించాలని కోరారు.

డ్రోన్ కెమెరాతో ట్రాఫిక్ పర్యవేక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణం దిన దినాభివృద్ధి చెందుతుంది. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రం అవుతుందిన రాంనగర్, బంగాళా రోడ్డు, పాత బస్ స్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, భవాని కూడలి, కలవకూరు రోడ్డు ప్రాంతాల్లో రోడ్డు దాటాలంటే వాహన చోదకులతో పాటు పాదచారులు వేచి చూడాల్సి వస్తుంది. అంతగా పట్టణంలో ట్రాఫిక్ పెరిగిపోయింది. పట్టణ జనాభా 60 నుండి 70 వేలకు పెరిగింది. ప్రతి పౌరుడు ఒక పోలీసేనని, ఒక యువకుడు పట్టణంలో స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియంత్రణలో పాల్గొంటున్నాడు. ఆ యువకుడికి పోలీసులు కూడా సహకరి స్తున్నారు. కొద్ది రోజుల క్రిందట పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో ఈ యువకుడు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి విద్యార్థులు వెళ్లే వరకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని స్థానికులు తెలిపారు.

ట్రాఫిక్ సూచనలు చేస్తున్న యువకుడు వెంకటేష్

ట్రాఫిక్‌పై ప్రత్యేక శ్రద్ధ : సిఐ సుబ్బరాజు

పట్టణంలో ట్రాఫిక్‌పై ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సిఐ ఆరాధ్యుల సుబ్బరాజు ప్రజాశక్తితో తెలిపారు. ఈపాటికే నాన్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు వెంబడి తోపుడు బండ్ల వ్యాపారులు చేసే వారికి అవగాహన కల్పించి, తోపుడు బండ్లను డ్రైనేజీ కాలువకు అవతలి వైపు ఉండేటట్లుగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నామ్ ఎక్స్‌ప్రెస్ హైవే పట్టణంలో వెళుతుండటంతో అనేక ప్రమాదాలకు దారితీస్తుందని స్థానికులు అధికారులు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. నాన్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు పట్టణంలో దాదాపు మూడు కిలోమీటర్ల మేర ఒకటి లేదా రెండు పొరలు వేసి వదిలేయడంతో వాహన చోదకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంటున్నారు. ఇప్పటికైనా నాన్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు నిర్మాణాలు సక్రమంగా నిర్మించాల్సిన అవసరం ఉందని, తద్వారా ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఉందని స్థానిక ప్రజలు చెబుపుతున్నారు.

నీటితొట్లను పరిశీలిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతరంలో యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫీవర్ సర్వే బుధవారం నిర్వహించారు. ఎన్‌విబిడిసిపి పథకం కింద సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించిన సిబ్బంది ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశీలించారు. నీళ్ల నిలువ ఉంచుకోకుండా చూసుకోవాలని గృహ దారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సహాయకులు బి కోటేశ్వరరావు మాట్లాడుతూ నీళ్ల నిలువ ఉంటే వాటిల్లో దోమలు పెరి అవి కుట్టి అనేక వ్యాదులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దోమ కుట్టడం వల్ల జ్వరాలు, ఇతర వ్యాధులు వచ్చి అనారోగ్యం పాలవుతారని చెప్పారు. ఖాళితొట్లు, పాడైన డబ్బాలు, కొబ్బరి బోండాలు వంటివి ఇంటి చుట్టుపక్కల లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఖాళీ తొట్టిలో ఇసుక లేదా మట్టితో నింపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం టి అనిత, ఓ సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్య సిబ్బంది.

విద్యార్థులకు అతిసారపై అవగాహన

ప్రజాశక్తి - నిజంపట్నం

మండలంలోని ప్రజ్ఞం జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు విద్యార్థినీ, విద్యార్థులకు అతిసారా వ్యాధి గురించి కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది బుధవారం అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ నాగార్జున ఆదేశాల మేరకు విద్యార్థులకు అతిసారా వ్యాధి గురించి అవగాహన కలిగిస్తున్నట్లు సూపర్వైజర్ మురళి తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు అతిసారా వ్యాధి గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని సూచించారు. చేతులు శుభ్రం చేసుకుంటూ ఓఆర్ఎస్ తాగుతూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలుషిత నీటిని తాగకూడదని చెప్పారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని చెప్పారు. దీని వల్ల అతిసారా క్రిములు నశించి ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. తాగునీటి వనరులను పరిశుబ్రంగా ఉంచుకోవాలని, బావులు, నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసుకోవాలని చెప్పారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రమేష్ బాబు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యనమదల గ్రామ పరిధిలోని దండుదోవ వద్ద ద్విచక్ర వాహనం స్కిడ్ అయిన ప్రమాదంలో ఇంద్రబాబు తోపాటు మరో వ్యక్తికి గాయాలు య్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. మార్టూరు నుండి గన్నవరం వెళు తుండగా ప్రమాదానికి గురయ్యారు. వీరిని మెరుగైన చికిత్స కోసం చిలకలూరిపేటలోని ఆర్‌కె ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. 108 ఇఎంటి రవికుమార్ ప్రథమ చికిత్స అందించారు. పైలట్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణకు రైళ్లలో తనిఖీలు

రైల్వే స్టేషన్లో తనిఖీలు చేస్తున్న ఈగల్ టీం

ప్రజాశక్తి - బాపట్ల

మాదకద్రవ్యాలు పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా ఈగల్ టీం పనిచేస్తుందని చీరాల రైల్వే సిఐ చంద్రశేఖర్ అన్నారు. ఎస్పీ తుషార్ డ్యూడి ఆదేశాల మేరకు జిల్లా ఈగల్ టీం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్లో రైళ ప్రయాణికుల బ్యాగులను రైల్వే, సివిల్ పోలీసులు, ఈగల్ టీం సభ్యులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బిలాస్ పూర్, తిరుపతి రైలులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎక్కడ ఎటువంటి మాదక ద్రవ్యాల వంటివి కనిపించలేదని తెలిపారు. డ్రగ్స్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో డ్రగ్స్ నివారణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లి, తండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి పిల్లల నడవడిక గుర్తించాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా విద్యార్థులు, చిన్నారులు మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. తమ పిల్లలు కాదుగా తమకు ఎందుకులే అనుకునే భావనతో ప్రజలు ఉండవద్దని కోరారు. రానున్న రోజుల్లో తమ పిల్లలు కూడా డ్రగ్స్‌కు అలవాటై ఇబ్బంది పడే పరిస్థితి ఎవ్వరికీ రాకూడదని అన్నారు. ఈపాటికే అనేకమందిని గుర్తించి ఈగల్ టీం ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ చేసి యువతలో మార్పు తీసుకు వస్తున్నామని చెప్పారు. మాదక ద్రవ్యాలు ఎక్కడైనా విక్రయిస్తున్నా, సేవిస్తున్నా తమకు సమాచారం అందించాలని కోరారు. తనిఖీల్లో ఎస్ఐ విజయ్ కుమార్, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ మనోజ్ కుమార్, జిఆర్‌పి ఎస్ఐ సరస్వతి, రైల్వే, జనరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైళ్లలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

విద్యార్థులకు యోగాపై శిక్షణ ఇస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

యోగాతో ఏకాగ్రత..

ప్రజాశక్తి - పర్చూరు

యోగ, ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందని హెూమియో డాక్టర్ డి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఎంఈఓ2 పి వెంకట రామయ్య సహాయంతో స్థానిక వైఆర్ ఉన్నత పాఠశాల, జడ్పీ హై స్కూల్ శారద హై స్కూల్, ఆక్స్‌ఫర్డ్ స్కూళ్లలో విద్యార్థినీ, విద్యార్థులకు యోగా శిక్షణ తరగతులు బుధవారం నిర్వహించారు. యోగాసనాలు వేసి అవగాహన కల్పించారు. రోజూ ప్రాణాయామం, ధ్యానం చేయడం వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి, జ్ఞాపకశక్తి పెరుగటమే కాకుండా పిల్లలు అతిగా ప్రవర్తించడానికి కారణమైన ఏడిహెచ్‌డి, చదువు ఒత్తిడి నుండి విముక్తి లభిస్తుందని తెలపారు. వీలైతే ప్రతి స్కూల్లో సాయంత్రం కనీసం 30 నిమిషాలైనా యోగా చేయించాలని సూచించారు. యోగా చేయడం ద్వారా విద్యార్థులు కేవలం విద్యను మాత్రమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిపుచ్చుకుంటారని తెలిపారు. 600 మంది విద్యార్థినీ, విద్యార్థులకు యోగపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఆర్‌పి బి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు ఇస్తున్న ఎంఎల్ఏ కొండయ్య

మెరైన్ పోలీసు స్టేషన్ పరిశీలన

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని వాడరేవులో నిర్మాణంలో ఉన్న మెరైన్ పోలీసు స్టేషన్ భవనాన్ని శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య బుధవారం పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఒ చంద్రశేఖర్‌నాయుడు, రూరల్ సీఐ, వాడరేవు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు నగరవనంలో యోగా

ప్రజాశక్తి - చీరాల

వాడరేవు రోడ్డులోని నగర వనంలో గురువారం ఉదయం ఆరుగంటలకు జరుగనున్న జిల్లా స్థాయి యోగాంధ్ర అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ జె వెంకట మురళి హాజరవుతారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, విద్యార్థులు, యువత హాజరు కావాలని కోరారు.

రైలు పట్టాలకు దగ్గరగా పశువులను వదలొద్దు

ప్రజాశక్తి - బాపట్ల

రైల్వే స్థలాల్లో రైలు పట్టాలకు దగ్గరలో మేత కోసం పశువులను వదిలి ప్రమాదాలు తెచ్చుకోవద్దని రైల్వే అధికారులు రైతులకు సూచించారు. పట్టణంలో రైల్వే పట్టాలకు సమీపంలోని ఉప్పరపాలెం, చాకలిపాలెం, చిల్లరగొల్లపలెం పాడి పశువుల యజమానులకు పశువులు రైలు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జాగ్రత్తలు చెప్పారు. రైలు ప్రయాణీకులు, సరుకురవాణా భద్రతా చర్యల్లో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. రైల్వే సరిహద్దులు, రైల్వే ట్రాక్‌కు దగ్గరగా పశువులను మేపితే రైల్వే చట్టం 1989 సెక్షన్ 154 , 174(సి) ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో రైల్వే ఆఫీస్ అడ్మిన్ కటారి శ్రీనివాసరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ మనోజ్ కుమార్‌రెడ్డి, సాయి రవితేజ, జూనియర్ ఇంజనీర్ బత్తుల సాయి చరణ్, ఎఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న రైల్వే అధికారులు

మట్టి అక్రమ తవ్వకాలు అరికట్టాలి

ప్రజాశక్తి - రేపల్లె

నియోజకవర్గంలో జరుగుతున్న మట్టి అక్రమ మాఫియాను అరికట్టాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఇన్చార్జి దోవా రమేష్ రాంజీ, జిల్లా అధ్యక్షులు పర్రే కోటయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీఒ ఎం రామ లక్ష్మిని కలిసి నగరం, చెరుకుపల్లి మండలాల్లోని గ్రామాలైన చిన్నమట్లపూడి, పెదమట్లపూడి, ఈదుపల్లి, రాంబొట్లవారిపాలెం, బలుసులపాలెం గ్రామాలు కేంద్రంగా తహశీల్దారుల అనుమతి లేకుండా కొంత మంది నాయకులు సిండికేట్‌గా ఏర్పడి యదేచ్ఛగా మట్టి అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. గతంలో తమ పార్టీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవడంలో రెవిన్యూ అధికారులు నిర్లిప్తతో వ్యవహరించారని ఆరోపించారు. మట్టి మాఫియాపై సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ జి వెంకట మురళికి ఫిర్యాదు చేయగా ఆయన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేపల్లె ఆర్‌డిఓను ఆదేశించినప్పటికీ కిందిస్థాయిలో మట్టి అక్రమ తరలింపు అడ్డుకోవడంలో వైఫల్యం చెందుతున్నారని అన్నారు. నేటికీ ఆయా గ్రామాల్లో మట్టి తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. మట్టి మాఫియాపై తమ పార్టీ అధినేత జడా శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర హైకోర్టులో న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కర్రా బాబురావు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రిప్పర్లు

ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని, జీఓ నెంబర్ 36 ప్రకారం రూ.21వేల, రూ.24500 జీతాలు చెల్లించాలని ఇంజనీరింగ్ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు చీమటా వీరాస్వామి కోరారు. స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఉద్యోగ విరమణ వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, ఉద్యోగ విరమణ రాయితీ రూ.75వేల, ఎక్స్ గ్రేషియో రూ.7లక్షలు, దహన సంస్కారాలకు రూ.20వేల వర్తింపజేస్తూ జీఓలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్‌కు వినతిపత్రం అందజేశారు. చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగేశ్వరావు, చాంద్ బాషా, అశోక్, కాంతారావు, చందు, సంగీతరావు, సురేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

సంగీతరావుకు నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఏ ఆనందబాబు

సంగీతరావు మృతదేహానికి నివాళి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తాడిగిరిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు కనపర్తి సంగీతరావు (74) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృత దేహాన్ని శాసన సభ్యులు నక్క ఆనందబాబు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంఎల్‌ఏ వెంట తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విక్టోరియామ్మ మృత దేహానికి నివాళి అర్పిస్తున్న అశోక్ బాబు

వైసీపీ నాయకురాలు మృతి

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని చంపాడుకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు పీకా సోమ్యేలు సతీమణి పీకా విక్టోరియమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహానికి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు పలువురు వైసీపీ నాయకులతో కలిసి బుధవారం పూల మాల వేసి నివాళి అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆమె కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు వైసిపి యువజన విభాగం జిల్లా సెక్రటరీ పీకా సన్నీ డియోల్, వైసీపీ నాయకులు పీకా శేషయ్య, పీకా చంటి, మేరుగు రాధాకృష్ణమూర్తి, యామర్తి శ్యాంబాబు, పీకా కన్నయ్య, రుతుమ్మ ఉన్నారు.

పుస్తకం ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

'జగనంటే నమ్మకం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - నగరం

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరు గణేష్ ఆధ్వర్యంలో జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం పుస్తకం బుధవారం ఆవిష్కరణ చేశారు. జగన్మోహనరెడ్డి అధికారంలో ఉండగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాజకీయాలకు అతీతంగా అమలు చేశారని అన్నారు. వైసిపి మండల కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ, వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నిజాంపట్నం కోటేశ్వరావు, వైసిపి బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పాగోలు వెంకటేశ్వరరావు, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు దొంతిబోయిన కొండలరెడ్డి, వికలాంగ విభాగం అధ్యక్షులు తొలిచూరి బాలకృష్ణ, కొండేపి శ్రీనివాసరావు, సజ్జవారిపాలెం ఎంపిటిసి ఖాదర్ వలీ, ధూళిపూడి ఎంపీటీసీ బాబురావు, పృథ్వి, అలీబుడా, ఖాదర్ ఖాన్, సుబ్బారావు, వెణిగళ్ళవారిపాలెం సర్పంచ్ శ్యాం ప్రసాద్, కూరగంటి రవి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు

పథకాలు అమలు చేయాలని ధర్నా

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-గిద్దలూరు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు, పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తల్లికి వందనం పథకం ఆదాయంతో పరిమితి పెట్టకుండా మున్సిపల్ కార్మికులకు అందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా కార్మికులు బుధవారం ధర్నా చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఇంజనీరింగ్ కార్మికుల ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం నాయకులు పి మస్తాన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆదాయంతో సంబంధం లేకుండా చిరు ఉద్యోగులకు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఆదాయం పరిమితి పెట్టడం చిరు ఉద్యోగులను మోసం చేయడమేనని అన్నారు. సగటు కుటుంబం ప్రస్తుతం ధరలకు అనుగుణంగా బతకాలి అంటే కనీసం 25 వేల రూపాయలు ప్రతి కుటుంబానికీ కుటుంబ ఖర్చులవుతున్నాయని అన్నారు. తల్లికి వందనం పథకం పట్టణ ప్రాంత వాసులకు నెలకు రూ.12 వేలు, గ్రామీణ ప్రాంత వాసులకు రూ.10 వేలు ఆదాయం వచ్చే వారికే వర్తిస్తుందని చెప్పడంతో వివిధ మున్సిపాలిటీలో పని చేస్తున్న ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం లాంటి పథకాలు వర్తించటం లేదని అన్నారు. కావున చిరు ఉద్యోగస్తులు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసనలో సిఐటియు నాయకులు టి ఆవులయ్య, మున్సిపల్ వర్కర్స్ ఇంజనీరింగ్ నాయకులు కె పుల్లయ్య, బి రంగస్వామి, ఎస్ కె అక్బర్ పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

ఎస్పీ తుషార్‌డూడి

యోగా సాధనలో పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు యోగ సాధన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జిల్లాలోని పోలీసులకు యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" వేడుకలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగా గురువులు ధూళిపాల శైలజ పాల్గొని 32 రకాల యోగాసనాలతో పాటు సూర్య నమస్కారాలను పోలీసులతో సాధన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్ ల పరిధిలోని పోలీసులు, ఏఆర్ పోలీసులు పాల్గొన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సాధించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతిరోజు కొంత సమయం యోగాసనాలకు కేటాయిస్తే ఒత్తిడిని అధిగమించవచ్చన్నారు. పోలీస్ విధులలో పని ఒత్తిడి అధికంగా ఉండే నేపథ్యంలో యోగా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ మౌలుద్దీన్, ఆర్ఎస్ఐ కళ్యాణ్, యోగ మాస్టర్ ట్రైనర్స్ గురజాల శ్రీనివాసరావు, కర్పూరపు మంజులత, టి.కష్ణారావు, ఎం. సూరిబాబు, బాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాముల తనిఖీ

ఈవీఎం గోదాములు తనిఖీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పరిశీలించారు. త్రైమాసిక సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదామును బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఈవీఎం గోదాము భద్రతను పరిశీలించారు. గోదాములో నియోజకవర్గాల వారీగా ఈవీఎం, వివిపాట్స్ యంత్రాలను భద్రపరిచిన తీరును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, భద్రత ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. పోలీసుల భద్రత, సందర్శన దస్త్రాన్ని పరిశీలించారు. పోలీసుల నిరంతర నిఘా ఉండాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, బి.ఎస్.పి నాయకులు జి రాజారావు, సిపిఎం నాయకులు కె శరత్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ రెడ్డి, వైసీపీ నాయకులు ఐ మాల్యాద్రి, తహసిల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

'బ్లాక్ బర్లీ' విక్రయాలను వేగవంతం చేయాలి

కలెక్టర్లను ఆదేశించిన సిఎం చంద్రబాబు

పర్చూరులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మార్క్‌ఫెడ్ ఎండీ, కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బ్లాక్‌బర్లీ పొగాకు విక్రయాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశంకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు. జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు పండించిన ప్రతి రైతు దగ్గర నుండి చివరి ఆకు వరకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కలెక్టర్ కు ఆదేశించారు. పొగాకు రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారిని అధైర్యపడవద్దని ఆయన తెలిపారు. రైతుల దగ్గర నుండి పొగాకును మార్క్ ఫెడ్ ద్వారా మరియు ప్రైవేటు కంపెనీల ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో 15 మిలియన్ల టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు.

పొగాకు కొనుగోలుపై సీఎం యాప్ లో రైతుల పేర్లను వ్యవసాయ శాఖ సిబ్బందిచే నమోదు చేయించాలన్నారు. యాప్ లో నమోదు అయిన రైతు ఎప్పుడు పొగాకు కొనుగోలు కేంద్రానికి వెళ్లాలి, ఎంత మొత్తం పొగాకును కేంద్రానికి తీసుకురావాలి, తదితర విషయాలపై తక్షణమే ఆ రైతుకు సమాచారం వస్తుందని అన్నారు. ఈ క్రాప్ లో నమోదైన రైతుల వివరాల ప్రకారం వారికి సమాచారం తెలియజేసి సీఎం వ్యాప్ లో రైతు వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. యాప్ లో పేరు నమోదు చేసుకున్న మొదటి రైతు దగ్గర నుండి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులు పండించిన బ్లాక్ బర్లి పొగాకు నాణ్యతను బట్టి హెచ్.డి.ఆర్, హెచ్.డి.ఎం పొగాకు రకానికి కేజీ ఒక్కింటికి 120 రూపాయలు, హెచ్.డి.ఎక్స్ రకానికి కేజీ ఒక్కింటికి 60 రూపాయలు చొప్పున ధర నిర్ణయించడమైనదని అన్నారు. పొగాకు కొనుగోలు చేసి ఏరోజుకారోజు వివరాలను తెలియజేయాలని ప్రకాశం,బాపట్ల,గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు సంబంధించి బాపట్ల, పర్చూరు శాసనసభ్యులు, వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని, పర్చూరులో రెండు, చీరాలలో ఒక పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మొదటి దశలో 14,800 టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, పొగాకును ఈనెల 19వ తేదీ నుండి కొనుగోలుకు చర్యలు తీసుకోవడమైనదని జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి వివరించారు. ఈ వీక్షణ సమావేశంలో మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలు కేంద్రం పరిశీలన

పర్చూరు: మండల కేంద్రమైన పర్చూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటుచేసిన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ వెంకటమురళి, మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మంజీర్ జిలాని సామన్ పరిశీలించారు. గురువారం నుండి బర్లీ పొగాకును రైతులు వద్ద నుండి కొనుగోలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పొగాకు కొనుగోలు చేయాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణ శ్రీ, ఆర్డీవో గ్లోరియా, వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నేడు అచ్చెన్నాయుడు రాక

ఒకేసారి ఏడు చోట్ల నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. సిఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు పర్చూరులోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. పొగాకు కొనుగోలుకు ఇంకా వీలైతే 15 కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అన్ని గ్రామాల రైతులకు ఒకేసారి కాకుండా, గ్రామాల వారిగా రైతులకు టోకెన్లు పంపిణీ చేసి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.

డిఇఒకు అర్జీ ఇస్తున్న నాయకులు

పుస్తకాలు, ఫీజుల దోపిడీని అరికట్టాలి

డిఇఒకు వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న పాఠ్యపుస్తకాల ఫీజులను అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్ కోరారు. బుధవారం ఒంగోలులోని డిఇఒ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖా ధికారి ఏ.కిరణ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి పుస్తకాలు, యూనిఫారం, షూల పేరుతో రూ.20 వేల నుంచి 30 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు.. గుర్తింపు లేకుండా అనేక పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, వాటిని అడ్డుకోవాలన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు వి. కోటి, వెంకట్రావు, సచిన్, గణేష్ పాల్గొన్నారు.

50 శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలు

కలెక్టర్ వెంకటమురళి



చెక్కు అందజేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాలను 50 శాతం రాయితీతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. చిన్న సన్న కారు రైతుల వ్యక్తిగత వ్యవసాయ పరికరాల సరఫరాలో రాయితీ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి రైతులకు అందజేశారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో రాయితీ పై పనిముట్లు పొందని రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫామ్ మెకనైజేషన్ మరియు అగ్రికల్చర్ మెకనైజేషన్ క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. కర్షక పోర్టల్ ఆధారంగా లబ్ధిదారులను సాంకేతికంగా ప్రభుత్వ వివరాలను వినియోగించి పారదర్శకంగా ఎంపిక చేసి యంత్రాలను అందజేయడమైందన్నారు. 577 మందికి ట్రాక్టర్ తో నడిచే యంత్ర పరికరాలు, 42 మందికి రోటవేటర్లు, 51 మందికి బ్యాటరీ స్ప్రేయర్లు, 374 మందికి పవర్ స్ప్రేయర్లు, 5 గురికి ట్రాక్టర్ స్ప్రేయర్లు, 3 పవర్ వీడర్లు, 4 గురికి బ్రష్ కట్టర్, 5 గురికి పవర్ టిల్లర్లను గత 4 మాసముల నుండి రైతు కేంద్రాల వద్ద అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొత్తం 1,061 మంది రైతులకు వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయడమైనదని అన్నారు. ఈ యంత్రాలను ఆగ్రో ద్వారా సరఫరా చేశారన్నారు. 1,061 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి 50 శాతం రాయితీ మొత్తం రూ 2.10 కోట్లను రైతులకు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.కొంతమంది చిన్న సన్నకారు రైతులకు తైవాన్ స్ప్రేయర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు రామకష్ణ, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మి, బాపట్ల వ్యవసాయ అధికారి శారద, రైతులు పాల్గొన్నారు.